## ఘనంగా గోదా రంగమన్నార్ రథోత్సవం

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో శ్రీగోదాసమేత రంగమన్నార్ నాయకస్వామి రథోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా నాగులపంచమి సందర్భంగా స్వామి దివ్యవిమాన రథం నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి రంగనాయకస్వామి, అండాళ్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో రాత్రి ఆలయ ధర్మకర్తలు పూజలు చేసి రథం ముందు గుమ్మడికాయ కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. మేడ్చల్, అంబర్‌పేట్ ఎమ్మెల్యేలు చామకూర మల్లారెడ్డి, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు విచ్చేసి స్వామిని దర్శించుకొని కొబ్బరికాయలు కొట్టి రథోత్సవాన్ని.



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

మిగతా 2లో



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## పదవి లేకున్నా ప్రజాసేవలో..

### క్లీన్ అండ్ గ్రీన్‌లో మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి

**నందిగామ, జూలై 29 ప్రభాతవార్త:** పదవి ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయడం మరవనని నందిగామ తాజ మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం నందిగామ మండల కేంద్రం హనుమాన్ దేవాలయానికి వెళ్లే దారిలో జరిగిన క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్షాకాలం పైగా సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం ఉన్నందున ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుధ్యసిబ్బంది చేత పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈదురు గాలులకు వంగిపోయిన మొక్కలను కట్ చేయించి సరి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరకుండా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించగలుగుతామని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ వెంట పారిశుద్ధ కార్మికుడు ఎర్రగారి సాయిలు తదితరులు ఉన్నారు.

# నిద్దరోతున్న నిఘా

- విఐపిల టూర్‌లో ప్రజా నిరసనలపై ముందస్తు సమాచారం సున్న
- జిల్లాలో ఒకే రోజు డిప్యూటీ సిఎం, స్పీకర్ సహా పలువురు మంత్రుల పర్యటన
- నామమాత్రపు బందోబస్తుతో సరిపెట్టిన పోలీసులు
- డిప్యూటీ సీఎం కాన్వాయ్‌ను అడ్డగించిన బీజేపీ నేతలు
- ఆందోళనకారులను చెదరగొట్టటంతో ఉద్రిక్తత
- పోలీసుల తీరుపై అధికార పక్షం కార్యకర్తల విమర్శలు
- విఐపిల భద్రత సవాల్‌గా మారిందని ఆందోళన



ఆందోళనకారులను చెదరగొడుతున్న పోలీసులు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వీవీఐపీల పర్యటన అటుంచితే వారి భద్రత పోలీసులకు పెను సవాలుగా మారింది. ఉన్నతస్థాయి నేతలు తమ ప్రాంతాలకు వచ్చినప్పుడు వివిధ ప్రజా సమస్యలను వారి దృష్టిలోకి తీసుకువావడం విపక్షాలు, ప్రజా సంఘాలు ప్రయత్నిస్తుంటాయి. ఆయా సందర్భాలలో విపక్షాల నిరసనలు సృతిమించి ఉద్రిక్త పరిస్థితులకు దారితీసే అవకాశాలుంటాయి. ఈరకమైన వ్యవహారాలపై నిఘా వ్యవస్థ ముందుగానే పసికట్టి పోలీసు ఉన్నతాధికారులకు హెచ్చరికలు జారీ చేయటం, దానికి తగిన బందోబస్తు ఏర్పాటు చేయటం పరిపాటి. అయితే మంగళవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రు లు తుమ్మల నాగేశ్వరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ మహేం దర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు జిల్లాలో సుడిగాలి పర్యటన చేశారు. ఒకే రోజు ఇంతమంది విఐపిల టూర్ ఉన్నా జిల్లా పోలీసు అధికారులు అంతంత మాత్రంగానే బందోబస్తు ఏర్పాటు చేశారన్న విమర్శలు వెల్లు వెత్తాయి. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కాన్వాయ్‌ని బీజేపీ నేతలు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు ఉత్పన్నం అయ్యాయి. నాణ్యతలేని కాగ్నా వంతెన నిర్మించిన కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు పెట్టాలంటూ

మిగతా 2లో

## వాగు పొంగిందండీ..

# ఓ వారం ఆగండి

- లింగమూర్తుల వాగు మార్గంలో ప్రయాణం ఓ సాహసం
- భారీ వర్షాలకు ఎగువ నుంచి వచ్చిపడిన వరద- ఐదుళ్లకు నిలిచిపోయిన రాకపోకలు
- గత ఏడాది వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన వర్శిటీ విద్యార్థుల వాహనం
- వాగు పొంగటానికి కల్వర్టు కుంగుబాటే కారణం- ఏటా ప్రమాదాలు జరుగుతున్నా దిద్దుబాటు చర్యలు నిల్
- ఎమ్మెల్యే చొరవ చూపాలని స్థానికుల డిమాండ్



వాగుపొంగడంతో రాకపోకలకు అంతరాయంగా మారిన నందిగామ–వీర్లపల్లి వెళ్లే మార్గం

**నందిగామ, జూలై 29 ప్రభాతవార్త:** అంతరిక్షంలోకి అయినా సునాయాసంగా వెళ్లి రావచ్చుగానీ.. లింగమూర్తుల వాగు మార్గంలో ప్రయాణం అంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిందే. ఏటా వర్షా కాలంలో నందిగామ పరిసర ప్రాంతాల ప్రజలకు ఇక్కడ రాకపోకలు ఓ సాహసంగా మారుతున్నాయి. భారీ వర్షాలు పడితే లింగమూర్తుల వాగు పొంగి పొర్లటమే ఇందుకు కారణం. ఎగువ ఉన్న దూసకల్ చెరువు నుంచి వరద నీరు అంతా లింగమూర్తుల వాగులో పడు తుంది. ఇక్కడి నుంచి అక్కమ్మ చెరువులోకి వరద నీళ్లు వెళ్లాల్సి ఉం ది. అయితే ఈ వాగు నీళ్లు సాఫీగా ప్రవహించటానికి నిర్మితమైన కల్వర్టు తూములు కుంగిపోవడంతో దాని మీదగా నీరు ప్రవహిస్తోంది. ఫలితంగా వాహనాల రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పొంగిన వాగునీళ్లు నేటికీ అలాగే ఉన్నాయి. ఈ రూటులో అంతర్జాతీయ లా విశ్వవిద్యాలయం, ఇంజి నీరింగ్ కాలేజీ, ఇంకా పలు ప్రైవేటు వ్యాపార సంస్థలు ఉన్నాయి. నిత్యం కళాలల విద్యా ర్థులు, అధ్యాపకులు ఇటు గుండా వెళ్లా ల్సిందే. గత సంవత్సరం ఈ వాగులో లా విశ్వవిద్యాలయం విద్యా ర్థులు ప్రయాణిస్తున్న వాహనం కొట్టుకుపోయింది. స్థానికుల సహ కారంతో వారు సప్రాణాలతో బయట పడ్డారు. ఇలాంటి ప్రమాదకర ఘటనలు తరచూ జరుగు తూనే ఉన్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండి పడుతున్నారు. మరోవైపు వాగు పొంగటంతో అప్పా రెడ్డిగూడ, వీర్లపల్లి, మొదళ్లగూడ, మంచెత్‌పాడ్, మజీద్ మామిడిపల్లి, మామిడిపల్లి ప్రజలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే ఎమ్మెల్యే చొరవ చూపి కల్వర్టు సరిచేయించాలని స్థానికులు కోరుతున్నారు.

## రైతుల ముంగిటే

# ఆయిల్ పామ్ కొనుగోళ్లు

- వికారాబాద్‌లో ఫ్యాక్టరీ నిర్మాణానికి సిద్ధం
- అంతర్ పంటలుగా మూడేళ్ల పాటు కూరగాయల సాగు
- డిమాండ్ ఉన్న పంటలపై రైతులు మొగ్గుచూపాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, స్పీకర్ ప్రసాద్ పిలుపు



కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటుతున్న మంత్రి తుమ్మల, స్పీకర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, జూలై 29, ప్రభాతవార్త :** ఆయిల్ ఫామ్ ద్వారా అధిక లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్రేపల్లి వద్ద కాసాని జ్ఞానేశ్వర్ వ్యవసాయ క్షేత్రంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో కలిసి ఆయిల్ పామ్ డ్రైవ్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటారు. అక్కడే ఏర్పాటు చేసిన సభలో తుమ్మల మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా బలపడేందుకు పామ్ ఆయిల్ పంట ఉపయోగపడుతుందని చెప్పారు. జిల్లాలో పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ పంటలను సాగు చేస్తే రైతులకు అందుబాటులో ఫ్యాక్టరీ

మిగతా 2లో



పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న కలెక్టర్

## ఆరోగ్య కేంద్రం భవనానికి రిపేర్లు

### ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఆదేశం

**కీసర, జూలై 29, ప్రభాతవార్త :** కీసర ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆకస్మికంగా సందర్శించి తనిఖీలు చేశారు. మంగళవారం కీసర ప్రాథ మిక ఆరోగ్యకేంద్రాన్ని కలెక్టర్ పర్యటించి తనిఖీ చేశారు. ఆరోగ్యకేంద్రానికి రోజుకు ఓపి పేషెంట్‌లు ఎంత మంది వస్తారని, ఎన్ని ప్రసవాలు జరుగుతాయని మెడికల్ ఆఫీస ర్‌ను అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సినేషన్ రోజుకు ఎంతమందికి వేస్తారని, ఇంటింటి ఫివర్ సర్వే చేస్తున్నారా అడిగి తెలుసు కున్నారు. దీనికి కింద ఎన్ని సబ్‌సెంటర్లు ఉన్నాయని, పనితీరు గురించి అడిగి తెలుసు కున్నారు. ల్యాబ్‌ను, మెడిసిన్ స్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. ఆసుపత్రి భవనం వర్షం పడితే కురుస్తున్నట్లుగా ఉందని కలెక్టర్ గుర్తించి అవసరమైన మరమ్మతు పనులు చేపట్టటానికి ప్రతిపాదనలు పంపాలని డాక్టర్‌కు సూచించారు. గోడలకు నిమ్ము ఉండ టంతో వెంటనే ఇంజనీరింగ్ అధికారులు సందర్శించి పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ తరువాత జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఉమాగౌరి, తహ సీల్దార్ అశోక్, మెడి కల్ ఆఫీసర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



దౌలాపూర్‌లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సిఎం

# బడుగుల బాగు కోరేది కాంగ్రెస్ ఒక్కటే

### ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**యాలాల జులై 29,ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో మంగళవారం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పర్యటించారు. రూ.250 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వ చీఫ్‌విప్, మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని దౌలాపూర్ గ్రామంలో రూ.220 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటేడ్ రెసిడెన్సియల్ పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డితో కలిసి

మిగతా 2లో

### ఫ్లెక్సీ పై ప్రోటోకాల్ రగడ

శంకు స్థాపన కార్యక్రమాల వద్ద ఏర్పాటు చేసి ఫ్లెక్సీలపై దుమారం రేగింది. విద్యుత్తు, విద్యాశాఖ అధికారులు ఆయా శంకు స్థాపన కార్యక్రమాల వద్ద డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే, ఇతర ప్రజా ప్రతినిధుల ఫోటోలతో ఫెక్సీలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ చీఫ్‌విప్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి ఫొటో ఏర్పాటు చేయలేదు. దీంతో మహేందర్‌రెడ్డి అనుచరుడు భూషన్ రఘు ఫ్లెక్సీలో ఫొటో ఏర్పాటు విషయమై విద్యుత్తు, ఇతర అధికారులను నిలదీశారు. ప్రభుత్వ కార్యక్రమంలో అధికారులు పక్షపాత ధోరణి అవలంబిస్తున్నారని ఆయన ఆగ్రహం

మిగతా 2లో

## భక్తిశ్రద్ధలతో నాగులపంచమి

**ఘట్‌కేసర్/మేడ్చల్, జూలై 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నాగులచవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఘట్‌కేసర్, శివవారెడ్డిగూడ, ఎన్ఎఫ్‌సినగర్, ఎదులాబాద్, కొండాపూర్, అవుషాపూర్, అంకుశాపూర్, మాదారం, ఘణాపూర్, మర్రిపల్లిగూడ తదితర చోట్ల మహిళలు పుట్టలో పాలు పోశారు. పూలు, పండ్లు, నైవేద్యం సమర్పించి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. ఎదులాబాద్ శ్రీభ్రమరాంబికా మల్లికార్జునస్వామి ఆలయంలో నాగదేవతకు భక్తులు పూజలు జరిపారు. ఆలయ ధర్మకర్తలు కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆవుపాలు, పూలు, పండ్లు, కొబ్బరికాయల విక్రయాలు జోరుగా జరిగాయి. మేడ్చల్‌లో ఆలయాలు మహిళలు, భక్తులతో కిక్కిరిసి పోయాయి. భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. మహిళలు ఉదయం నుండే పట్టణంలోని వినాయక్ నగర్ కాలనీలోని ఎల్లమ్మ ఆలయం,



మేడ్చల్‌లోని ఎల్లమ్మ ఆలయం వద్ద బారులు తీరిన మహిళలు

మిగతా 2లో

## తూంకుంటలో అథ్లెటిక్స్‌సందడి

### జిల్లా స్థాయి పోటీలు ప్రారంభం

**శామీర్‌పేట, జూలై 29, ప్రభాతవార్త :** తెలంగాణ స్పోర్ట్సు స్కూల్‌లో మేడ్చల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను మేడ్చల్ జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి ప్రారంభించారు. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్‌లో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు అండర్ 8,10,12,14,16,18,20 బాల, బాలికలకు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలు ఉత్సాహంగా నిర్వహించటం జరిగిందని నిర్వాహన కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ పేర్కొన్నారు. దీనిని జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి విచ్చేసి ప్రారంభించటం జరిగిందని, బాలబాలికలకు, యువతకు ఉత్సాహాన్ని అందించారని అన్నారు. ఆగస్టు 3,4తేదీలలో హన్మకొండలో జరిగే 14వ తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరుగనున్నట్లు, 7వ తేదీన జనగామలోనూ జరుగనున్నట్లు ప్రతిభ చాటిన వారిని ఎంపిక చేసినట్లు, అదే విధంగా మేడ్చల్ జిల్లా నుంచి ఉత్తమ ప్రతిభచాటిన వారు ఆ పోటీలలో పాల్గొంటారని రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగ ఉండాలంటే క్రీడలను ఎంచుకుని తగిన శిక్షణ పొంది క్రీడల్లో రాణించాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే క్రీడలు ముఖ్యమని, విద్యతో పాటు క్రీడలు కీలకమని అన్నారు. వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థుల వరకు



పోటీలను ప్రారంభించిన అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి

మిగతా 2లో

## పెద్దేముల్‌ను సబ్ డివిజన్ చేయాలి

**పెద్దేముల్, జులై 29, ప్రభాతవార్త:** బంటారం, కోటపల్లి మండలాలతో కలిపి పెద్దేముల్‌ను సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిప్యుటి సిఎం భట్టి విక్రమార్కకు టీపీసీసీ మైనార్టీ కన్వీనర్ యండి,రియాజ్, జిల్లా మహీళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్, మంబాపూర్, పెద్దేముల్ గ్రామ కమిటి అధ్యక్షులు మైపూస్, డివైనర్సిములు, సీనియర్ నాయకులు రాము నాయక్ వినతిపత్రం అందజేశారు. పెద్దేముల్‌ను సబ్ డివిజన్ కేంద్రంగా అందులో పంచాయతీ రాజ్ ఏడి, వ్యవసాయ శాఖ ఏడి, విద్యుత్ శాఖ ఏడి, పోలీస్ సర్కిల్‌తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటి ఉండేలా ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.



డిప్యుటి సిఎంకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

# చరిత్ర తిరగరాశాం

- పదేళ్లలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదు
- అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం
- కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని నిరూపించాం
- రాష్ట్రంలో 95 లక్షల కుటుంబాలకు రేషన్‌కార్డులు జారీ
- డిప్యుటి సిఎం మల్లు భట్టి విక్రమార్క

**పెద్దేముల్, జూలై 29, ప్రభాతవార్త:** దశాబ్దా కాలం నుంచి లేని రేషన్‌కార్డులను ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులు జారీ చేసి చరిత్ర తిరగ రాశామని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. తాండూరు మంగళవారం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం కందనెల్లిలోని ఓ గార్డెన్‌లో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యుటి సిఎంతో పాటు తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్, ఐటి శాఖ మాత్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా డిప్యుటి సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ పదేళ్ళు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్‌కార్డు కూడా మంజూరు చేయలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. నాడు కాంగ్రెస్ హయంలోనే రేషన్ కార్డులు ఇచ్చామని, నేడు కూడా ప్రజాప్రభుత్వం హయంలోనే రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో 95 లక్షల కుటుంబాలకు రేషన్‌కార్డులు ఇవ్వడం జరిగిందని, దీంతో పాటు ఆ కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఆర్యోగ శ్రీ రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచిన



రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న డిప్యుటి సిఎం

మిగతా 2లో

### 'స్పెషల్ణ్ సారూ..



గుండ్లపోచంపల్లి సమీపంలోని జనావాసాల మధ్య చెత్తను డంప్ చేస్తున్న దృశ్యం

# జర ఇటు చూడరూ!

- గుండ్లపోచంపల్లిలో క్షీణిస్తున్న పారిశుద్ధ్యం
- తూతూ మంత్రంగా చెత్త తొలగింపు చర్యలు
- జనావాసాల మధ్యనే వ్యర్థ పదార్థాల డంపింగ్
- క్షేత్రస్థాయిలో తనిఖీలు శూన్యం
- దుర్గంధం భరించలేకపోతున్నామని స్థానికుల గగ్గోలు
- ఆందోళనకు దిగుతామంటూ హెచ్చరిక

**మేడ్చల్, జూలై 29. ప్రభాతవార్త :** ప్రజాప్రతినిధులు లేకపోవడంతో గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీ అనాథగా మారింది. అడిగేవారు లేక అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. పట్టణంలో పారిశుద్ధ్య సమస్య తీవ్ర రూపం దాల్చి అంటువ్యాధులు ప్రబలే పరిస్థితికి వచ్చింది. ఎక్కడ చూసినా చెత్తాచెదారం పేరుకుతోంది. మురికి కాలువలు పొంగిపొర్లుతున్నాయి. అధికారులు కార్యాలయానికే పరిమితమవుతున్నారు. గుండ్లపోచంపల్లి శివారులో శ్మశానవాటిక పక్కన ఖాళీగా ఉన్న ప్రైవేట్ ప్లాట్లలోకి పట్టణంలో చెత్తను డంప్ చేస్తున్నారు. జనావాసాల మధ్య ఉన్న ఆ ప్రాంతం దుర్గంధ భరితంగా మారింది. దీతో అటుగా రాకపోకలు చేసే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలోనూ ఎక్కడ చెత్త దర్శనమిస్తోంది. ప్రత్యేక అధికారి ఎప్పుడు వస్తారో, కార్యాలయంలో ఎంతసేపు ఉంటారో ఎవరికీ తెలియని పరిస్థితి. మున్సిపల్ సిబ్బంది పన్నుల వసూళ్లకే పరిమితమవుతున్నారు. వర్షాల సీజన్ అవడంతో దోమలు, ఈగలు పెరిగి ప్రజారోగ్యాన్ని దెబ్బతీస్తోందని చెప్పారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్, స్పెషల్ అధికారి పారిశుద్ధ్య సమస్యపై దృష్టి సారించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్ళు



లబ్దిదారులకు ఇందిరమ్మపత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్,జూలై 29, ప్రభాతవార్త:** అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన వారికి ఐదు లక్షల పథకం పత్రాలు లబ్దిదారులకు పంపిణీ చేశారు. మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులకు ఇండ్ల పథకం పత్రాలు పంపిణీ చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని అన్నారు. మొదటి విడతలో ఇండ్లు రానివారికి రెండో విడతలో ఇండ్లు వస్తాయని అన్నారు. కమిషనర్‌తో పాటు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పోచారం మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఏర్ర మాధవి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏర్ర రాజు, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెట్టు గణేశ్ యాదవ్, ఎండీ. నవాబ్, ఘట్‌కేసర్ మండల యూత్ అధ్యక్షుడు వినోద్ కుమార్, లబ్దిదారులు పాల్గొన్నారు.

### బ్యాండ్ సామాగ్రిని అందించిన దాత రవీందర్‌రెడ్డి



**నవాబుపేట,జూలై 29,ప్రభాతవార్త:** విద్యార్థులు నిత్యం ఉదయం ప్రార్థన సమయంలో వాయించే బ్యాండ్ పరికరాలను పులుమామిడి గ్రామానికి చెందిన దాత రవీందర్‌రెడ్డి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలవిద్యార్థులకుమంగళవారంమండలవిద్యాధికారిఅబ్దుల రహమాన్, ఆదర్శపాఠశాలప్రిన్స్‌పాల్ కృష్ణకుమార్, ప్రధానోపాధ్యాయుడు మల్లేశం ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బ్యాండ్ సామాగ్రిని అందజేసిన రవీందర్‌రెడ్డిని వారు శాలువాతో సన్మానించారు. విద్యార్థులకోసంవివిధరకాలుగా ఉచితంగా సేవలందించడం అభినందనీయమని వారు కొనియాడారు.

### మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**కేశంపేటజూలై29ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిగ్రామంలోపెరపోళ్లహనుమంతుమంగళవారం తెల్లవారు జామున ఆకస్మికంగామృతి చెందాడు విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ యువ నాయకుడు ప్రేమ్ కుమార్ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అంత్యక్రియల నిమిత్తం 5000 వేల రూపాయలుఆర్థిక సహాయం అందజేశారు.జగన్మోహన్ రెడ్డి,చంద్రయ్యగౌడ్,ఏర్పుల లింగం,రెడ్డమోనిలక్ష్మణ్,ఉదయ్‌గౌడ్,దశరథ్,సందీప్,తక్రుభ్,ఉరడి శ్రీనివాస్, పాల్గొన్నారు.

### రోడ్డు విస్తరణకు దుకాణదారులు సహకరించాలి



**ఘట్‌కేసర్,జూలై29,ప్రభాతవార్త:**ఘట్‌కేసర్‌పట్టణంలో హెచ్ఆర్‌డిసిఎల్ అధికారులు చేపట్టిన రహదారి విస్తరణ పనులకు దుకాణదారులు సహకరించాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కోరారు. ఘట్‌కేసర్‌లో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను మంగళవారం ఆమె పరిశీలించారు. హెచ్ఆర్‌డిసిఎల్ నిధులు రూ.30 కోట్లతో యంనంపేట్ చౌరస్తా నుంచి మాధవరెడ్డి వంతెన వరకు 100 అడుగుల బిటి రోడ్డు వేస్తుండగా ఆమె పరిశీలించి పలు సూచనలు చేశారు. అధికారులు సూచించిన రోడ్డు వెడల్పు మార్కింగ్ వరకు బిటి రోడ్డు వేస్తారని, ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణలు, అరుగులు, షెడ్లు తొలగించుకుంటే పనులు వేగంగా చేపడుతారని ఆమె పేర్కొన్నారు. రహదారికి రెండు వైపులా వెడల్పు చేసి బిటి వేయడంతో రోడ్డు సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కాస్తా ఓపికతో ఉండాలన్నారు. బస్‌టెర్మినల్ వద్ద వర్షానికి ఏర్పడిన గుంతలను మట్టి పోయించి చదును చేయించినట్లు తెలిపారు. పదవీలో లేకున్నా ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని పావనియాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, నాయకులు ఎం.అబ్దుల్‌ఖయ్యూమ్, మహ్మద్ రఫీయుద్దిన్, రాజు, బాల్‌రెడ్డి, విజయ్, భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు

### రంగనాయకస్వామికి సుదర్శన్‌రెడ్డి పూజలు

**ఘట్‌కేసర్, జూలై 29, ప్రభాతవార్త:** ప్రాచీన గోదారంగనాయకస్వామి దేవాలయానికి ఎంతోఘనచరిత్రఉందని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో మంగళవారం ఆయన శ్రీగోదానమేతరంగమన్నార్‌నాయకస్వామినిదర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గరుడ పంచమి సందర్భంగా ఆయన బిజెపినాయకులతో కలిసి స్వామి, గోదాదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ధర్మకర్తలు అర్చన చేసి సుదర్శన్‌రెడ్డికి సన్మానించి ఆశీర్వచనం అందించారు. నాయకులు గొంగళ్ల బాలేశ్, బేలసురేశ్,బట్టెలక్ష్మణ్‌రావు,అనిల్‌గౌడ్,మహేశ్, బాలుయాదవ్, ఉదయ్, మల్లేశ్,జగదీష్,వెంకటేశ్‌త పాల్గొన్నారు.

### కుంగ్ ఫూ విద్యార్థులకు బెల్టుల ప్రధానం



**జిల్లేడుచౌదరిగూడెం, జూలై ,29 ,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని అభ్యాస విద్యాషి ంంపాంశాలలో చదువుతున్న విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేసినట్లు మాస్టర్ నందు మంగళవారంతెలిపారు. పాఠశాలలోచదువుతున్న 12మంది విద్యార్థులకు కుంగ్‌ఫూ బెల్టు పరీక్షలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు బెల్టులు ప్రధానం చేసినట్లు ఆయన తెలిపారు.లో లక్ష్మీ,హరిక, అక్షర,ముబాశిర,చేతన,భూమిక,సుమయ్య,హర్షవర్దన్,ధనుష్, ప్రజ్వల్, సుప్రతిక్, ముజాహిద్, రాఘవి, మధు పాల్గొన్నారు.

### జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయాలి

**షాబాద్, జూలై 29, ప్రభాతవార్త :** సకాలంలో జీవాలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, షాబాద్, రేగడి దోస్వాడ పశువైద్యులు చంద్రశేఖర్ రెడ్డి, స్రవంతి లు అన్నారు. షాబాద్ మండల పరిధిలోని హైతాబాద్, మక్తగూడ,మాచనపల్లి, కక్కులూరు గ్రామాల్లో మంగళవారం జీవాలకు నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాధి నిరోధక టీకాలను ముందస్తుగా జీవాలకు ఇప్పించి, రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న వ్యాధి నిరోధక టీకాలను రైతులు జీవాలకు ఇప్పించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ మహమ్మద్ ఖాజమియా పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు టేకుల చంద్రారెడ్డి, ఎండి బురాన్, నర్సిహ్మ, సతీష్, ఆకుల కృష్ణ, యాదయ్య, మహేష్, రాఘవేందర్, ప్రశాంత్, రమేష్, సాయి, కృష్ణ, రవి, మల్లయ్య గౌడ్, రామచంద్రయ్య, మల్లేష్, అంజద్, శేఖర్, మహేందర్, ఆంజనేయులు ,బాలయ్య, మంగళి మల్లేష్, పశువైద్య సిబ్బంది, ఉన్నారు.

# శ్రీ సీతారామస్వామిని దర్శించుకున్న : భట్టి విక్రమార్క

## ఆలయంలో ప్రత్యేక పూజలు



స్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తదితరులు

**యాలాల,జూలై29,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా యాలాల మండలం జుంటుపల్లి గ్రామంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మండలి చీఫ్‌విప్,మాజీ మంత్రి పి.మహేందర్‌రెడ్డిలు పర్యటించారు.వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో భాగంగా యాలాల మండలంలో పర్యటించిన డిప్యూటీ సిఎం మండలంలోని జుంటుపల్లిలో కొలువైన జుంటుపల్లి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించారు.ఆలయ పూజారులు వేద పండితులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు.దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిదర్శనఅనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వేదపండితులచే ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా దేవాలయ ఆవరణలో భట్టి విక్రమార్క మొక్కలు నాటి నీళ్లుపోశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీసిఎంతో పాటు ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి,తాండూరు శాసన సభ్యులు బుయ్యని మనోహర్‌రెడ్డి,కలెక్టర్‌ప్రతీక్‌జైన్,ఎస్పీనారాయణరెడ్డి,నబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .అనంతరం డిప్యూటీ సిఎం జుంటుపల్లి గ్రామంలోని తన చిన్న నాటి మిత్రులు శ్యాంసుందర్‌రావు,రాఘవేందర్‌రావు తదితరుల ఇంటికి వెళ్లి ఆత్మీయంగా పలకరించారు.

### ఫ్యూచర్ సిటీలో కలపండి-మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్



**మహేశ్వరం,జూలై29,ప్రభాతవార్త:-**మహేశ్వరం,కందుకూరు మండలాలని నూతనంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలోవిలీనం చేయలని కోరుతూ జిల్లా ఇంచార్జిమంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కోదండరెడ్డితో కలిసి తెలంగాణ మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి పలువురు కాంగ్రెస్ నాయకులు,స్థానిక ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను శ్రీధర్‌బాబుకు కేఎల్ఆర్,రంగారెడ్డి వివరించారు.ఈ సందర్భంగా ఐటీమంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహేశ్వరం,కందుకూరు మండలాల విలినంవిషయంపైగతంలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.ఫ్యూచర్ సిటీ జీవో సవరణ,మహేశ్వరం మండలం, కందుకూర్ మండలంలోనిఇతర గ్రామాలనువిలినా విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు.ప్రజాప్రతినిధులు, మహేశ్వరం,కందుకూర్ మండల ప్రజలఅభిప్రాయాలపై ప్రభుత్వం సానుకూల ఉందని తెలిపారు. రెండు,మూడు రోజులలో ఫార్మాసిటీ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం సేకరించిన భూములు, అవకతవకలు, కోర్టు కేసులు, ఇతరత్రా తప్పిదాలకు పరిష్కార మార్గం చూపేందుకు హైలెవల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్‌ఇన్చారి కిచ్చెన్నగారిలక్ష్మారెడ్డి తెలిపారు. ఈ విషయంపై రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి కేఎల్ఆర్ తీసుకెలినట్లు తెలిపారు.త్వరలో జరగనున్న హైలెవల్ మీటింగ్ లో కలెక్టర్, టీజీఐఐసీ అధికారులు,ఇతర ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.గతప్రభుత్వంసేకరించినఫార్మాభూనమస్యలన్నింటినీ పరిష్కారించేందుకు హైలెవల్ మీటింగ్ ఉపయోగపడుతుందని లక్ష్మారెడ్డి తెలిపారు.

### శరవేగంగా జరుగుతున్న ఎల్లమ్మ,వీరనాగమ్మ గుడి నిర్మాణ పనులు

**కేశంపేటజూలై29ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలోనూతనంగానిర్మించబడుతున్న గ్రామదేవతలైన ఎల్లమ్మ, వీరనాగమ్మ తల్లుల గుడి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం 9 గంటలకు ఆలయ ప్రధాన ద్వారం "దర్వాజ ముఖద్వారాన్ని గ్రామ పెద్దల సమక్షంలో వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రధాన ద్వారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కరోళ్ళ బాలకిష్టయ్య ,కడుపు రామయ్య, పంది జంగయ్య, బుడ్డ నాగయ్య, తాజా మాజీ వార్డు సభ్యుడు లింగం స్వేరో, కే.అంజయ్య, భీమయ్య, మహాలింగం,కోడిగండి కృష్ణయ్య, కరోళ్ళ చెన్నయ్య,కడుపు మల్లేష్,భిక్షపతి,రమేష్‌మేస్త్రిశీను,కరోళ్లనర్సింహ, మల్లేష్, బాలరాజు, జంగయ్య, కుమార్, లింగంశ్రీకాంత్ పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే



**కశంపేట జూలై 29 ప్రభాతవార్త :** నేడు బుధవారం కేశంపేట మండల పరిధిలోని అశోక్ రెడ్డి కన్వెన్షన్ హాల్ కొత్తపేట్ రోడ్ లో రేషన్ కార్డుల పంపిణీలతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొననున్నారు.ఈ కార్యక్రమానికి కేశంపేట మండల పరిధిలోని కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు,గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్యకర్తలకు వీరేశం పిలుపునిచ్చారు.

### సనాతన ధర్మ పరిరక్షణ కృషి చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 29, ప్రభాత వార్త:** సనాతన ధర్మ పరిరక్షణ కొరకుఅనాదికాలంనుండి కృషిచేసిన మహనీయుడుశ్రీసంత్ సేవాలాల్‌యని రాష్ట్ర బంజారా సాధు మహారాజ్ సంఘం అధ్యక్షుడు మద్దిమడుగు పీఠాధిపతి జయరాంస్వామి అన్నారు. పోచారం మున్సిపల్ కొర్రెములలోని శ్రీ సంత్ సేవాలాల్ టెంపుల్‌ను మంగళవారం సేవాలాల్ పీఠాధిపతి శంకర్ భవలాల్‌తో పాటు జయరాం స్వామి సందర్శించి పూజలు చేశారు. సేవాలాల్ మహారాజ్, మేరమ్మ యాడి భోగ్ బండారో పూజలు చేశారు. రాజు, లోకేశ్, సురేశ్, శివ, భానోతు లక్ష్మీపాల్గొన్నారు.

### ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పని చేయండి



**కేశంపేటజూలై 29 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్. మంగళవారం కేశంపేట మండల కేంద్రంలోని శారద గార్డెన్ లో బిజెపి మండల అధ్యక్షురాలు రొల్లురాధిక ఆధ్వర్యంలో మండల కార్యవర్గశాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నిక అధికారి శ్రీరాములు మాట్లాడుతూ, గత ఎన్నికల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా ప్రతిఒక్క బీజేపీ కార్యకర్త కష్టపడి పని చేయాలని అన్నారు, కార్యకర్తలు ఐక్యతతో, క్రమశిక్షణతో ముందుకు సాగాలని బిజెపి కార్యకర్తలు క్రమశిక్షణతో పార్టీ కండువా కింద పనిచేయాలని అలాంటి కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుందని ఆయన అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందే బాబయ్య మాట్లాడుతూ బిజెపి కార్యకర్తలు వర్గాల వారీగా కాకుండా ఏకతాటి పైకి వచ్చి పార్టీ గెలుపే లక్ష్యంగా గ్రామాలలో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి వివిధ పార్టీల నుండి కార్యకర్తలను బిజెపి వైపు మళ్ళించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల ప్రభారి పాపారావు మాట్లాడుతూ ప్రతి బూత్ స్థాయిలో ఓటర్లను చైతన్య పరిచే విధంగా కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని కార్యకర్తలకు ఆయన సూచించాడు . కేశంపేట మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ కంచుకోట మహేష్, మండల ఎన్నికల ప్రభారి సీనియర్ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కల్వకొల తిరుపతి, తట్టేపల్లి నరసింహ, మోటే శ్రీనివాస్, పసుల నరసింహ, సొప్పరి నరసింహ, రొల్లు రఘురాం గౌడ్, సిల్వర్ లింగయ్య, కానం ఉదయ్ గౌడ్, పండురంగారెడ్డి, బూత్ ఇన్‌చార్జ్‌లు, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు, పారేశా గోపాల్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు నాయక్, వీరేందర్ నాయక్, కొత్తింటి మల్లేష్, భక్తవత్సల, ఐలయ్య, దన్నెడి కుమార్, ఆకుల గోపాల్, కుమారస్వామి, శేఖర్ రెడ్డి, అశోక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పిప్పళ్ల నరేందర్, గెలవ రెడ్డి, పాండు రాజు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎరువుల స్టాక్‌బోర్డులను సక్రమంగా నిర్వహించాలి

**కేశంపేట జూలై 29 ప్రభాతవార్త :** కేశంపేట మండల కేంద్రం లో మరియు ఇప్పలపల్లిలో సీడ్స్, అండ్ ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీచేసినమండలవ్యవసాయ అధికారి శిరీష.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధరల పట్టిక బోర్డుపై ఎప్పటికప్పుడు స్టాక్ కు సంబంధించిన వివరాలను స్టాక్ బోర్డుపై పొందుపరచాలని, అలా పొందుపరచని షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె ఫర్టిలైజర్ షాపుల యజమాన్యానికి సూచించినట్లు ఆమె తెలిపారు.

### సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల(బాలికల) ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆహ్వానం

**షాబాద్,జూలై 29, ప్రభాతవార్త:**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల (బాలికల)లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనవని ఆమనగల్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వినోల ప్రకటనలు తెలిపారు. ఈ మేరకు పత్రికా ప్రకటనను మంగళవారం ఆమె విడుదల చేశారు. 202526 సంవత్సరానికి ఎంపీసీ, బైపిసి మొదటి మొదటి సంవత్సరానికి ఈనెల 31న ఉదయం 9 గంటల నుండి, మధ్యాహ్నం రెండు గంటల వరకు స్పాట్ అడ్మిషన్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు మూడు సెట్ల జిరాక్సు, మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలన్నారు. టెన్త్ క్లాస్ మెమో, కుల, నివాసం, ఆదాయం ధ్రువీకరణ పత్రాలతో పాటు, తల్లితండ్రులతోపాటు విద్యార్థి ఆధార్ కార్డులు తీసుకొని కావాలన్నారు. విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్స్ పరిశీలన పూర్తి చేసిన తర్వాత అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు ఎంపికైన విద్యార్థుల జాబితా విడుదల చేస్తామని తెలిపారు.

### పివిఆర్ డెవలపర్స్ పై కేసు నమోదు

**.చేవెళ్ల జూలై 29, ప్రభాతవార్త:** ప్రమాద వశాత్తు భవనంపైన నుండి పడి కార్మికుడు కింద పడి మృతి చెందిన ఘటనలో పివిఆర్ డెవలపర్స్ పై కేసు నమోదు చేసినట్లు శంకర్ పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శంకరపల్లిలో పీవీఆర్ డెవలపర్స్ చేపట్టిన అపార్ట్మెంట్ నిర్మాణం దగ్గర సూపర్‌వైజర్ గా పని చేస్తున్న నేనావత్ సంతోష్ (33) ఈ రోజు ఉదయం 5వ అంతస్థు నుండి ప్రమాదవశాత్తు నేల మీద పడి తీవ్రంగా గాయపడగా, స్థానిక గాయత్రి హాస్పటల్ లో చికిత్స పొందుతూ మరణించాడన్నారు.మృతుని భార్య సంతోష ఫిర్యాదు మేరకు, అపార్ట్మెంట్ నిర్మాణం దగ్గర ఎలాంటి భద్రత చర్యలు తీసుకోకపోవడంతో యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కమనీయం..గోదారంగనాయకస్వామి కళ్యాణోత్సవం



గోదా రంగమన్నార్‌నాయకస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి దంపతులు

**ఘట్‌కేసర్,జూలై29,ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్‌లో శ్రీగోదారంగమన్నార్‌నాయకస్వామి కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో అలంకరించిన మండపంలో గోదా, రంగమన్నార్ నాయకస్వామి ఉత్సవ మూర్తులకు వేదపండితుల మంత్రోచ్చారణాలు, భక్తుల గోవిందనామ స్మరణల మధ్య కళ్యాణం జరిపించారు. మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి, కల్పన దంపతులు విచ్చేసి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించుకున్నారు. స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన స్వామి కళ్యాణాన్ని తిలకించిన అనంతరం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గరుడసేవ, గోదాదేవి తిరునక్షత్రం ఘనంగా నిర్వహించారు. భక్తులు కళ్యాణం అనంతరం స్వామికి వడిబియ్యం, పూలు, పండ్లు సమర్పించుకున్నారు. ఈసందర్భంగా రాత్రి ఆలయ ధర్మకర్తలు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈకార్యక్రమంలో తిరువడందం పొరెత్తి వంశపారంపర్య ధర్మకర్తలు లక్ష్మణాచార్యులు, శేషాచార్యులు, పార్ధసారథి,వెంకటాచార్యులు, వేణుగోపాలాచార్యులు, రఘునాధాచార్యులు, పురుషోత్తమాచార్యులు, అనంతశేషాచార్యులు, రాజగోపాలాచార్యులు, న్యాయవాది శ్రీనాథరావు, సహకార సంఘం డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ సర్పంచ్ వరిగంటి వెంకటేశ్‌గౌడ్, మాజీ ఎంపిటిసి మంకం రవి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ మాజీ డైరక్టర్ పన్నాల కొండల్‌రెడ్డి, నాగేశ్ పాల్గొన్నారు.

### భక్తి శ్రద్ధలతో నాగులపంచమి పూజలు



**నవాబుపేటజూలై29,ప్రభాతవార్త:**మండలప్రజలుమంగళవారం నాగులపంచమి సందర్భంగా భక్తి శ్రద్ధలతో పుట్టల్లో పాలుపోసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు, యువతులు సమీపంలోని పుట్టల వద్దకు చేరుకుని ప్రత్యేక పూజలుచేశారు.నాగదేవతలకు పూజలుచేయడం అనాదిగావస్తున్న సాంప్రదాయం ఈతరుణంలో నేటికి ఆచరిస్తూ పండగలు జరుపుకోవడం భావితరాలకు ఆదర్శనీయంగా మారింది.

### వరంగల్ హైవేపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

**ఘట్‌కేసర్ రూరల్, జూలై 29, ప్రభాత వార్త:** వరంగల్ జాతీయ రహదారిపై సీపీఆర్ఐ నుండి జోడిమెట్ల వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ కాంగ్రెస్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు ఏర్ర మాధవి మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వీధి లైట్లు లేక జాతీయ రహదారిపై పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రధానంగా హైవేరోడ్డుపై గలయూటర్న్‌లవద్ద ప్రమాదాలు అధికంగా నమోదు అవుతున్నట్లు తెలిపారు. నారపల్లి నుండి కొర్రెముల వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కమిషనర్ దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలో ప్రమాదాల నివారణకు వెంటనే హైవే రోడ్డుపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు

### గ్రంథాలయ నిర్మాణంనకు శిలాఫలకం ఆవిష్కరణ



**దోమ,జూలై29 ప్రభాతవార్త:** నూతన విద్యావిదానం 2020 అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టిన పిఎం శ్రీపాఠశాలలో బాగంగ దోమమండలపరిదిలోని దాదాపూర్ గ్రామము జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను గత సంవత్సరము ఎంపికచేయడం జరిగింది.అందులో బాగంగా మంగళవారం నాడు పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణంకు మండల విద్యాధికారి వెంకట్,ఉపాధ్యాయ బృందం శిలాఫలకం ఆవిష్కరణచేశారు.పాఠశాలలోవిద్యార్థులుఎక్స్పోజర్‌విజిట్‌కు తీసుకువెళ్ళడం,క్షేత్రపరిశీనలు,ప్రయోగాలు,వార్షికోత్సవ నిర్వహన, పాఠశాలలో మరమ్మతులు,గణితదినోత్సవం,సైన్స్‌దినోత్సవం,కాంప్లెక్స్ లేవల్‌సైన్స్ ఫెయిర్, జిల్లారాష్ట్రస్థాయి,జాతీయస్థాయి ప్రదర్శనలో పాల్గోనడం, మండల స్థాయిలోపోటీ పరీక్షలు నిర్వహించడము పాఠశాల విద్యార్థులు విజయవంతంగా నిర్వహించి పాల్గోనినందున వికారాబాద్ జిల్లాలోదాదాపూర్ పాఠశాలనుపిఎంశ్రీపాఠశాలగాఎన్నుకోవడంజరిగిందనిమండల విద్యాదికారి వెంకట్ తెలిపారు.ప్రధానోపాధ్యాయులు అమర్నాథ్,ఏయి పరుశురాం, పాఠశాలకమిటిచైర్మెన్‌అనుసూయ,ఉపాధ్యాయులు,గ్రామస్థులు, పాల్గొన్నారు..

### అమ్మాయిలకు యుద్ధ విద్యలు అవసరం



**జిల్లేడుచౌదరిగూడెం,జూలై,29,(ప్రభాతవార్త)** నేటి సమాజంలో అమ్మాయిలకు యుద్ధ విద్యలు ఎంతో అవసరమని జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత అన్నారు. మంగళవారం పాఠశాలకు చెందిన మార్షల్ ఆర్ట్ కరాటే విద్యార్థులకు ఆమె అభినందించారు. విద్యార్థులకు సంగారెడ్డిలో నిర్వహించిన ఇండియా టోర్నమెంట్‌లో పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన శిరిష్, స్పందన, రాఘవి, శ్రీనిధిలు పోటీల్లో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, మాస్టర్ నందు విద్యార్థులకు అభినందించార పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, నరేందంపాల్గొన్నారు.

### సిపిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**ఘట్‌కేసర్,జూలై29, ప్రభాతవార్త:** సీపీఐ 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి ధర్మేంద్ర, ఘట్‌కేసర్ మండల సీపీఐ కార్యదర్శి లొట్టి ఈశ్వర్‌లు పిలుపునిచ్చారు. ఆగష్టు 19 నుంచి 22 వరకు కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో జరుగనున్న సీపీఐ 4వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం ఘట్‌కేసర్ పట్టణంలో సీపీఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో మహసభల కరపత్రాలను పంచుతూ కూపన్ల ద్వారా విరాళాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజాసమస్యలపై కమ్యూనిస్టులు నిరంతరం పోరాటం చేస్తూనే ఉన్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలు చేయడంలో విఫలం చెందారని వారు విమర్శించారు. ఈకార్యక్రమంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్యప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు కల్లూరి జయచంద్ర, ఏఐవైఎఫ్ ఘట్‌కేసర్ మండల కార్యదర్శి సంసంగి శివ తదితరులు పాల్గొన

### రైతులకు సన్నవడ్ల బోనస్ బిల్లులు వెంటనే చెల్లించండి

**దోమ,జూలై 29 ప్రభాతవార్త :** పభుత్వం రైతులకు ఇవ్వవలసిన సన్నవడ్ల బోనస్‌ను వేంటనె ఇవ్వాలనిదోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు రాజిరెడ్డి తెలిపారు.మంగళవారం నాడు విలేఖరులసమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రబీ సీజన్లో రైతులు పండించినసన్నరకం వరి దాన్యంను సేకరించేందుకు మండలములోని దాదాపూర్,దిర్సంపల్లి,పాలెపల్లి,మోత్కూర్,బోంపల్లి,దోమ,రాకొండ,కిష్టాపూర్, ఉట్‌పల్లి,బడెంపల్లి,దాదాపుగా అన్ని గ్రామాలలో పిఏసిఎస్, డిసిఎంఎస్, మండలమహిళాసమాఖ్య ద్వారా రైతులు పండించిన సన్నరకం వరిదాన్యంను సేకరించారని అన్నారు.మండల వ్యాప్తంగా ముప్పై నాలుగు వేల సన్నరకం వరిబస్తాలు కొనుగోలుచేయడంజరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలద్వారా మూడువేల ఆరువందల క్వింటాళ్ళ సన్నవడ్లు రైతులనుండి కొనుగోలు చేసిదాదాపుగా డెబ్బై లక్షల రూపాయలు రైతులకు రావలసిఉన్నదని అన్నారు.సన్నరకం వడ్లు పండించిన రైతులకుక్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించించదని,కాని ఇప్పటి వరకు ఒక్కరైతుకు కూడబోనస్ ఇవ్వలేదని విమర్శించారు.మళ్ళి ఇప్పుడు వర్షాకాలం వరి వేసె సీజన్ మొదలైందని పెట్టుబడి కోసం సన్నవడ్ల రైతులు డబ్బులు వస్తాయని వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారని అన్నారు.రైతుల ఆశలు నిరాశ చెందకుండా ప్రభుత్వం సన్నవడ్లు పండించాలని ఆశ చూపిన రైతులకు వేంటనె బోనస్ రూపాయలు ఇవ్వాలని కోరారు.